ల్లెకు దక్షిణం వెళ్లి మోజే గామం. పూర్వ భాగాన వెళ్లి మదులూరు పొ
లం లోనే కుందు లోన కలుసు కున్నందున యీ వంకకు నామధేయం
కొమారి పెన్న అని వాడుకుందురు. ముందు మోజే గామానుకు వుత్త
రపు భాగాన జైకిటి వాటికి చేను ఆది చేసుకొని కామనూరి పొ
లిమేర వాద్దు చేసుకి మోజే మజరా య గామానుకు పూర్వభా

గమందు దక్షిణం వుప్పురపల్లె మజరా బంకచినయ్యపల్లె పొలి
మేరను రాళ్లచేను వద్దను వుప్పురపల్లె పొలంలో కలుసుకుంటు
న్నది. మోజే గ్రామానకు అష్టదిక్కులు

ఇంద్రమూల బంతకుంటు ...మం ౧ ఆగ్నేయం మూల
బయ్యనపాడు ౧ యమదిక్కునకు వుప్పురపల్లె ౧ నైరుతి దిక్కునకు
లక్ష్మాపురం మజరా మూలవారిపల్లె ౧ వరుణదిక్కున సరివిరెడ్డి
పల్లె ౧ వాయువ్య మూలను కామనూరు మజరా నాగయపల్లె ౧
కుబేరదిక్కున మోజే కామనూరు ౧ ఈశాన్య మూల కామనూరు
మజరా ఉక్కాయపల్లె ౧

119

* కల్లూరు *

కైఫియతు మ|| కల్లూరు యిలాకే మంగదువ్వూరు మజే
మజకూరు రెడ్ల పొకనాటి కాపులు బసిరెడ్డి నారపరెడ్డి లింగారెడ్డి కర
ణాలు నందవైదీకులు వోబళంపల్లెనుంచి సంజీవరావు అకిరాజు
మొదలైనవారు వ్రాయించినది.

ములికినాటి శీమలోను పినాకినిమహానదికి
వుత్తరభాగమందు నపూర్వము కల్లూరు అనే గ్రామం వుండె వడ్డెరా
యలవారిప్రభుత్వంలో గ్రామానకు వుత్తరం కోటకట్టించి ఆకోట

లో రాజుల వారు వుండి ప్రభుత్వం చేస్తూ వుండగా మరి కొన్ని సం॥ ర
ములకు ఘోరీ పెట్టియి సకబాల గాలిమం పూడిక తగులుతూవచ్చి
నందువుంచిన్న దిన క్రమేణా గాలిమం పాడు. అప్పుతూరాంగాను అక్కడ
యుండనయుక్త గాక రాజులు స్థలం తక్కరానను పోయినందున ఆగాలి
మముకోట బీలపడి పోయెగనుక అక్కడ కోటగడ్డ చేలు అని స్థలా
లు శిలశిలాలె కర్రలకు దాంబలా వున్నవి. అక్కటుసంతపేటలో పూర్వం
యీశ్వరుణికి గడి వున్న చోటు యిప్పుడు లింగము పాణివట్టుము వున్న
ది. అది సంతలింగమయపాడు అని అనుకొనేవాడికి ఆ స్థలానయిం
కా కొన్ని దేవాలయాలు వుండి పూడిపోయినవి. ఆరాజువారు తిరువెం
గళనాథస్వామి దేవాలయము కట్టించి వుండిరి. ఆ దేవాలయానుకు
పడితరం నిత్యనైవేద్యాలకు మొయిల్ల కాలువ అనే గాలిమం నడుస్తూ
వుండెనట. యిందుకు శిలాశాసనము రుజువు వున్నది. శిథిలమైనది
గనుక మతలబు బాగా తెలియతేదు. ఆ దేవాలయం యిసక పూ
డికలో పోయినది. మరిన్ని శివాలయం కట్టించారు. శిధ్యం వున్నది.
యీవల విజయనగరం చేతే వారివార దేవరాయలవారు గాలిమా
నకు స్థలం ఏర్పరచి గాలిమం కట్టించి ఆగాలి మానకు కరణాలను శి
ధ్యం చేసి పూర్వం వున్న కల్లూరు పేరనే కల్లూరునామధేయం నిర్ణయిం
చి గాలిమం కట్టించిరి. ఆరాజు ప్రభుత్వంలో అనంతపద్మనాభస్వా
మి దేవాలయం కట్టించిరి. ఆ దేవునికి తళిగెదీపారాధన పడితరాలని
మిత్తం యీగాలి మానకు తూర్పున పొలం నిశ్చయం చేసి పల్లెకట్టిం

ట్టించవమని మఠ్ఫుజేమజకూరు రెడ్లు కరణాలకు శెలవ్ఫుయిచ్చిరి గనుక అప్పుడు తప్పెటుయల్లారెడ్డి అనే పాకనాటి కాఫు నూతనంగా కల్లూరికి వచ్చి యుకేరడనైనా పొలం యిస్తే పల్లె కట్టుకొవ్ఫుంటునాన్నను. అని చెప్పుకున్నె గనుక ఆ సమయమందే ఆ పొలం కొలువరిసి యిచ్చినందున అనంతపద్మనాభుని పేరు పెట్టి పల్లె కట్టించి ఆ పల్లె అయివేజు దేవునికి నడిపిస్తూవ్ఫుండిరి. గనుక ఆ పల్లె అనంతపురం అని వాడుకోబడ్డది. ఆ పల్లె కట్టిన తప్పెటుయల్లారెడ్డికి పల్లె కట్టుమాన్యం చేను తూమెడు యిచ్చివ్ఫుండిరి. గనుక తదారభ్యం ఆ సంతతివారే అనుభవిస్తూవున్నారు. మరికొన్ని దినములు రాయిందుకు దక్షిణం పినాకినీ వుత్తరభాగాన పొలంలో పల్లె కట్టుతూవున్నాను. అని వచ్చి కరణాలు సారసత్తులలకరయకూడాల తిమ్మయ సూరపరాజు బసవరాజుగారి దివాణ వృత్తైన వోబళం పల్లె కామరాజుగారి ముఖాంతరం కొలువరయించుకొని ముచ్చుమర్రి తిమ్మారెడ్డి అనే పెదకంటి కాపు తమ తండ్రి పేరు పెట్టి తిప్పారెడ్డిపల్లె అని పల్లె కట్టి పల్లె కట్టుదుమాన్యం కల్లూరు రెడ్డి కరణాలు రాజుల వారి అనుమతినయిద్దము చేను సర్వమాన్యముగా యిచ్చినారు. గనుక అది అనుభవిస్తూ వారి సంతతివారు ముచ్చుమర్రి బసిరెడ్డి అనే రయితు హజరు వున్నాడు. మరికొన్ని దినములకు అనంతపురానకు వుత్తరభాగమందు నకలగడ్డ అనే దిన్నెలు వుండగా ఆ దిన్నెమీదను కల్లూరు రెడ్లు కరణాలు పల్లె కట్టించి కాపుదనంవుంచి ఆ పల్లెను నకల దిన్నె అనే పేరు పెట్టినారు. మరికొన్ని సంవత్సరము

లకు గోదావరీ తీరమందు వుండే షడ్దర్శన సరస్వతీ సర్వతోముఖవా
జపేయాజుల వారికి కల్లూరు వుత్తరభాగమందు . మూడుపుట్లు చేను.
నలుజైవరహాలకు శోత్రియం నిషుర్షచేసిస్తిలం - - చాయము
ని రెడ్ల కరణాలకు రాజులవారు ఆజ్ఞాపించినందున వారికి రెడ్లు కరణా
లను పొలము చూపించిరి. గనుక ఆ భూమి అగ్రహారం కట్టుకొనిరి. అ
కరడత తూర్పర్వం యర్రమంటిగుంతలు వున్న స్థలమైనందున అకరడక
ట్టిన అగ్రహారం యర్రగుంట్లపల్లె అగ్రహారం అనివాడుకో బడ్డది. వా
రికి కొంమాళ్లు ముసలి వెంకట సోమయాజులవారు కల్లూరు రెడ్లు చిన
శింగన పెదశింగన అనేవారున్న రాజానుమతంగా రెండు పాళ్లు కల్లూ
రుగాలమస్తులున్న వకట పాలు సోమయాజులున్నా యీప్రకాంభా
గం నిర్ణయంచేసుక యర్రగుంటుపల్లె అగ్రహారానకు పశ్చిమమ
గా పోట్లదుత్తి అనే గ్రామం పొలం లో ప్రవహించే పినాకినినది
నుంచి కాలువ తూవ్వించి నంగనూరుపల్లె శోత్రియం పొలిమేర
లోనుంచి తాళ్ళమారిపురం అగ్రహారం పొలం లో వెళ్లి యర్రగుంట్ల
పల్లె అగ్రహారానకున్ను ఆతూర్పు కల్లూరు పొలానకున్నూ వుపయు
క్తమై వుదకం ప్రవహించేలాగున కాలువ తెచ్చుకె సదరు శింగన
పేరను కాలువకు శింగన కాలువ అని పేరుపెట్టుకున్నారు. పల్లెలు
నాల్గు అయినందునుంచి నారుదేవాయ కల్లూరు అనే అని తెకరల్లో
వాడికకద్దు సారినరసయ అనేవారు తాలూకుమజకూరుపైకి వుచ్చు
పాపటనేగాలమంతమతట్లువుండగా ఆ గ్రామానకు కల్లూరు పా

లంలో తవి పెర కాలువ త్రవ్వించి ఆ కాలువ వుదకం కుచ్చుపాపయ
చెరువులోకి తెచ్చుక అకరడ చెరువుకింద ఫలం పెట్టుటందుకు వుపయు
క్తము అవ్వేకొరకు కల్లూరు పొలం లో కాలువ తవ్వితే పైరు పెట్టే
భూమిలో కొంత లుక్సాను వస్తున్నదని కుచ్చుపాప పొలంలో కల్లూరు
రెడ్డి కరణాలకు భూమి వాసియిచ్చిన దాన పత్రము ప్రకారం శాస
నము శిలమీందను కుచ్చుపాప ఈ దేవాలయము ముందు హాజరు వున్నది.
యీ ప్రకారం రాజువారి ప్రభుత్వంలో నడిచినది. కాలువ ఖిలపడి
12 పోయిన తరువాత ఆమాన్యం నడువ లేదు. తాగాయతి ఘండికోట సీ
మలోకి చెల్లుతూ వున్నది. కర్నాటుకం మెలు జరిగి పోయిన తరువాత మొ
గలాయి ప్రభుత్వం వచ్చెను. గనుక అనంతపురం దేవ్రుజోపడి తరాముల
నడవకుండా చేసి ముఫుజే మజకూరుకు దాఖలా చేసిరి. తదనంతరం న
వాబు అబ్బుల్ వెహాసంఖానవాబు సర్కార ఖాంప్రభుత్వంలో యీ క
ల్లూరి గ్రామం శిలేమాను ఖాకా సిప్రుద్దుల ఖాకాన్సి జమీందారు గారికి
తలుగు జాగీరు అయి వుండెను. ఆ కాలమందె విక్రమ సంవత్సరాన వేము
ల జమీందారు కొమారనాయడు తమ స్వామము ఇలివచ్చు గ్రామం
సర్వస్వాహారం చేయక రైతులు పట్టుక పోయి మాందిపెంటుకోటలో
వేసుక రెడ్డి కరణాలను రైతుల వగైరావారి బాతదరిజుగ వప్పించు
క విడిచిపెట్టిన పిమ్మట సదరు పరగణాలు విషు చిత్రభాను సం॥రా
లు రెండు యేండ్లల్లో గ్రామానకు పశ్చిమ భాగమందు మంటికోటలు
పెట్టించిరి పరగణాల జాగీరులో రెడ్డు కరణాలు కూడాయత్ర

గంట్లపల్లెలో పోలత్రియదారు శ్రీ గిరిసోమయాజులవారికి పోల
త్రియంపు బైడుభూమి ముప్పై వరహాలకు పోలత్రియం నిర్ణయించే
సియిచ్చినందున యీ గంట్లపల్లె అగ్రహారానకు తూర్పున అయ్యన్న
వారుపల్లె అని పల్లె కట్టించిరి. ఆ పల్లెకు తూర్పున చిన్నబసిరెడ్డి పె
దబసిరెడ్డిగారు ఆ సంవత్సరంలోనే రెండు వనాలు వేయించినారు.
యిందుకు పూర్వం వీరివనాలకు తూర్పున మజుందారు రామగోపాం
ళయగారి మాన్యానికి ఉత్తరం వీరిపాలేరుకాడు తిమ్మప్ప అనే వాడు
యిండ్లు వేసి వుండెను. వాని అనుసరము యింకా కొందరు యిండ్లు కట్టు
క సంసార్లు చేసిరి. ఆ పల్లెకు తిమ్మాయపల్లె అనే పేరు పెట్టి పల్లె కట్టిన
తిమ్మప్పకు కాడారంభము తూమెడుచేను సర్వమాన్యముగా యిచ్చిరి
గనుక అనుభవిస్తూ ఆ సంతతివారు పల్లెలోనే వున్నారు. యీ పల్లెకు
తూర్పు మట్లవెంకటపతి రాజుగారి దళవాయి చుండూరి ముసలి
నాయుడు మన్నెకావలి విచారిస్తూ వుండి మవుజే మజకూరు నుంచి
23. వారు తీసుకొనే కావలిమున్నూరు వరహాలకుగాను భూమి అడిగి
తీసుకొని ఆ భూమిలో రాజువారిపేట అని పల్లె కట్టించినాడు. అది అ
తని జిమ్మానడుస్తూ వుండెను. హేవిళంబి సంవత్సరమందు నవాబు
అబ్దుల్‌నబీ ~~ఖాన్ చాకెర్లపాలెం~~ ఖాం చాకెర్లపాలెటి కోటలు యీంద
మట్లవారి లోపోట్లాడి వారి రాజ్యావిడిపించి కోటతీసుకొనిన
తరువాత యీ తాలూకులో వారికి యిచ్చే కావలియయ్యన్న వద్దు. అని
హుకుం చేసిరి గనుక. హుకుం ప్రకారం రాజువారిపేట మవుజేమజు

కూరుకు దాఖలు ఆయెను శ్రీముఖ సం॥రమందు పర్గాణాల జాగీరు
లుగానే సరప్ప ఆపొందలికయాంజులవారు కల్లూరికి పశ్చిమాన పినాకినీ
వుత్తర భాగమందు షోత్రియం హద్దులు యేర్పరచుక రేగులు అగ్ర
హారం కట్టుకొనిరి. ఆకైఫియతు అలాయిదా వ్రాసినది.

స్వభాను సంవత్సరమందు వృద్ధుల బాకాశలే
మాను భాకాశిగారి జాగీరు తగైరు చేసి గాలిమగాలిసి పల్లెల లోగూడా
మవుజే మజకూరు సరకారు జప్తి చేసుకొని సదరు యగ్రసం॥ల్లో ప
ల్లె అగ్రహారం రేసలపల్లె అగ్రహారం అయ్యవారుపల్లె. అగ్రహారం.
బదసూరిసాంబరు షోత్రియములు జారీవుంచిరి. తదారభ్యం విజ
య సం॥రం వరకు నవాబు హాశింఖాం దౌలతులోను పుచాటు పరగణా
లోకి గాలుమంచెల్లుతూవుండెను. మన్మథ సం॥రమందు నవాబు హా
శీంఖాను డుంచుకున్న బాలు అనే భోగం దానికి జాగీరుయిచ్చి
వుండగా విళంబి సం॥రం వరకు నడిచినది. వికారి సం॥రమందు ము
యూనాదౌలతు గర్దీ అయి శీమ బహదూరు పాదీనం. ఆయెగను
కగాలిమం సరకారు జప్తి చేసి దుపుచాటు పరగణాలోకి దాఖలా
చేసిరి. అప్పుడు అయ్యవారిపల్లె షోత్రియదారుడైన శ్రీగిరినామ
యాంజులవారు కాలం చేసినందున వారికు మాళ్లపల్లెసాసబడి
చేసుకోను శక్తుడుగాక విడిచిపెట్టినందున ఆపల్లె గాలిమంలోకి
సరకారు కింద జప్తి అయినది. వికారి సం॥రం బాగాయతి బహదూ
రుదౌలతు లోపాతకోట వీరవసార్రెడ్డి అనే పెడకంటికాపు దువ్వ

రిపరగణాలోకూడా యీ గ్రామం వ్యవహారం చేస్తూ వుండగా శా
ర్వరి సంవత్సరమందు యీ గ్రామానకు తూర్పున కూంత వేటు నేలను
ముదిరెడ్డి పుల్లారెడ్డి మొలక నాగిరెడ్డి గారు తువ్వ స్థలమందు పల్లె
కట్టినారు. కాబట్టి యిసకపల్లె అని చెప్పుకుంటూ వున్నారు. వారికి రెడ్లు
కరణాలు పల్లెకట్టు మాన్యం తూమెడు చేను యిచ్చినారు. యిప్ప
టికి వారు ఆ మాన్యం అనుభవించుకుంటూ వున్నారు. మరిన్ని గుడిశా
ళ్లు బావులు కట్టించి ఆ పల్లెకు పశ్చిమముగా నేరేడు వనములోను
స్వల్పం మామిడిచెట్లులో వనము వేసినారు. యిటు తరువాత పల్లె
కు దక్షిణభాగమందు నేరేళ్లు మామిడిచెట్లు వగైరాలలో తోట
వనము వేసినారు. పల్లెకు తూర్పున చింత వనము తోటది వేసినారు. వికా
రి సం॥రం లాగాయతి ప్లవ సం॥రం వరకు తిమ్మారెడ్డి వ్యవహారం చే
సినాడు. శుభకృతు సం॥రం లాగాయతీ మీర్జాగని బేగదు పూర్వారు
పరగణా ప్లవంగ సం॥రం వరకు టిప్పుసుల్తాను తట్టునుంచి వ్యవహా
రంచేస్తూ వుండె యీ గ్రామమందు పూర్వారు పరగణాలో కినడిపించు
కొనెను. కీలక సం॥రం లోను పూర్వారు పరగణా యింగడించి దువ్వూ
రు తుకుడీలోకి అటారువ చేసి సదరు అమలుదారు స్వాధీనం చేసి
వుండిరి. సౌమ్య సం॥రం లోను పూర్వారు తుకిడీ వుశ్శెనల్లి భానునికినం
దెలవల్లిపేట తుకిడీ యిమామెయిహాదీసు భానునికి శెట్టిపల్లె తుకిడీ
సైదుబిరాం ముకు పొద్దుటూరు తుకిడీ బాడమరాజు వెంకటా
ద్రి పంతులు యీ ప్రకారం నాల్గు తుకిడీలకు నల్గురిని నిషతరు ష

చేసి యీగాలుమంటూరు దాందు ఫ్రావీరు తుకిడీ సదరు పుశే సన్లో బాను
నివారి తట్టునుంచి వుండిరి. యీ సంవత్సరంలోనే కల్లూరికి పేట క
ట్టిస్తున్నానని ఆదిసుబ్బిశెట్టికి కౌలు కాగితం వ్రాయించి యిచ్చి పేట
125 కట్టించెను. సాధారణ సం॥రంలోనే మొగలాయి వారికి దేశం ఆయెను
గనుక వారి తట్టునుంచి షాహ్త్ మంవెంబడిగా వచ్చిన సరదారు భారావత్
పురఘ రాజా తేజవంత బహాదరు వారి స్వాధీనంలో శెట్టిపల్లె చెంచు
చల్లకూరు వెంకన్నగారి తట్టున పరగణా దుఫేదారు అమీలు మె
కరరు అయివుండెను తదనంతరం హాజరతు సాహెబు జాగీదాలవారు
అజీముల్ వుమ్రా బహాదూరు గారు వుభయులు కూడాను
కొండనుంచి శ్రీరంగపట్నం మీ పోముకు సాగి వచ్చి దుఫేదారు తాలూ
కాలో కానగా డూరు దగ్గెర లష్కరు ముకాం చేసినప్పుడు సైదు
అల్లావర్దీను పురఘ అలాహి యారదెల్లా గారి స్వాధీనం యీప
రగణాశల వుయిచ్చిరి. గనుక దుఫేదారు తాలూకు రెండు తుకిడీలు
చేసి చెంచు వెంకన్నగారికి దుఫేదారు తుకిడీన్ని బొడెమ రాజు వెంక
టాద్రి పంతులు అబ్దుల్లా సాహెబుల వారికి పొద్దుటూరి తుకిడీ
యీ ప్రకారం రెండు తుకిడీలు అయికొన్నా ఖర్చు జరిగెను. వారికి తగ్గె
రు అయిన తదనంతరం దిలావర్దెలా అనే శిద్దివారి స్వాధీనం తా ~~లూ~~
లూకు ఆయెను గనుక సదరు అమలుదార్లు నల్లూరికి తగ్గేరు అయి
తాలూకు యేకసా రాఘువరాయడు అనే ఆయనను పరగణా ముజు
మారుకు అంపించిరి గనుతే ఆయన సంవత్సరన్నర వ్యవహారం చేసి

నతరువాత యీనను తసెరు చేసి కామలాపురం వెంగళరెడ్డిస్వాధీనం
తాలూకు వుంచిరి. గనుక ఆయన తట్టునుంచి చిల్లకూరి వెంకన్నను
పంపించి తాలూకు వ్యవహారం విచారించుకుంటూ వుండిరి. ఆనం
ద సం॥రం ౧లో కడప సుబాకు మహమ్మదు అమీనుఖాం • అరజు
వారు వచ్చిరి గనుక వారి తట్టునుంచి గడికోట శరబారెడ్డి దు
వ్వూరి పరగణాకు అమీలుని ష్క్రరుప అయి వచ్చి రెండు సం॥
రములు. వ్యవహారం చేసిన తరువాత తదనంతరం నళ సం॥రంలో
కడప సుబాన బాబు అసదల్లిఖాను బహాదూరు వము జఫరవుల
కు వారికి సుబా ఆయెగనుక వీరి తట్టునుంచి పరగణాకు మహమ్మదు
హుసేను ఖానుని వారి స్వాధీనం ఆయెను ~~గనుక~~ వీరు రెండు సం॥ర
ములు పింగళ సం॥రం వరకు రెండు సం॥రములు వ్యవహారం చేసి
రి. తదనంతరం కాళయుక్తి సంవత్సరములో రాజాచందూలాలు
బహాదూరు గారు కడప వగైరా సుబాకు వచ్చిరి గనుక వారు తమ
తట్టునుంచి రాయప్రతాపరాం వారికి దువ్వూరు పరగణా వ్యవ
హారం యిచ్చి అంపించిరి గనుక వారి పరిముఖం గా రెండు సం॥ర
ములు జరిగెను. ఆదే వ్యవహారంలో కల్లూరి వోబళరెడ్డి అతని
తమ్ముడు పాపిరెడ్డి నకెల లదిన్నెకు పశ్చిమాన ఓబులాపురమనేప
ల్లెకట్టి ఆ పల్లెలో సదరాఖ్ఖాబావి కపిల బావి కట్టించినారు. యీ
పల్లెకు వృత్తరభాగమందు పోలుగిరి చినవోబులరెడ్డి అనే రయితు
నేరేడు చెట్లు వగైరా తోటవనము వేయించినాడు. ఆతరువాత

రౌద్రి సం॥రం లో కుంపిణీ యింగిలీజు బహాదూరు వారి దొరతనం
ఈ మొగను కేను హాజరతు కర్నల్ మండ్రో సాహెబులవారి తట్టు
నుంచి తహసీలు దార్లు వచ్చి పరగణాను జమాబందు బాపతు రాలి
యదుప వచ్చి తాలూకు జమాబందు గెలి మామూలు బందోబస్తు
చేసెను. త దొరతన్నాం ప్రజోత్పత్తి నామ సం॥రం వరకు కుంపిణీ
వారి దొరతనం చెల్లుతూ వున్నది.

127 యీ గెలిమానులు వుండే వనాలు. కైఫీయతు కుదాబులు అయినవి
~~కనుక్కే~~ గాక

౧ అయిన వనాలు

౧౨౧ . బసుబా లోను

౧ గాలిమానకు దక్షిణం ముమ్మారెడ్డి బసిరెడ్డి వేసిన వేపవనం
నేరేడు చెట్లు బింత చెట్లు సమేతం క్రియసం॥రం లో వేసినవి

౧ యీ వనానుకు తూర్పు యీనారపరెడ్డి వేసిన తోట వనం
నేరేడు చెట్లు బింత చెట్లు సమేతం క్రియసం॥రం లో వేసినవి.

౧ యీ వనానుకు తూర్పు యీ లింగారెడ్డి వేసిన తోటవనం. నే
రేడు చెట్లు బింత చెట్లు సమేతం క్షయసం॥వత్సరంలో వేసినది.

౧ యీ వనానుకు తూర్పు చినయల్లారెడ్డి గారి వెంకపన్న వేసిన
తోటవనం నేరేడు చెట్లు బింత చెట్లు సహా క్షయసం॥రం లోను

౧ యిందుకు తూర్పు అకుల . అవ . వెంకపేను రెడ్డి వేసిన
తోటవనం నేరేడు చెట్లు బింత చెట్లు వగయిరా క్షయసం॥రంలో వేసినది.

ఈవనానకు ఉత్తరం పారసత్తుల వెలం వేసిన తేతవనం చింత
చెట్లు సమేతం శుక్ల సం॥రం లో వేసినది.

ఈవనానకు పశ్చిమం ప్రొబళంపల్లె వెంకపోమన్న వేసిన
తేతవనం నేరేడు చెట్లు చింత చెట్లు సమేతం క్షయ సం॥రం లో వే
సినది.

ఈవనానకు పశ్చిమం పండి..శ్లపల్లె వాయసేను వేసిన తేతవనం
చింత చెట్లు క్షయ సంవత్సరం లో వేసినది.

గణిమానకు ఉత్తరం పర్వ దూరాన ప్రొబళం పల్లె వెంకపో
మన్న వేసిన నేరేడు చెట్లు సమేతం శార్వరి సం॥రం లో వేసినది.

8 ఇందుకు పశ్చిమం పొబళంపల్లె చెన్నరాజు గారి .. ము
దురు చింత వనం డెబ్బైయేండ్ల నాడు వేసినది.

ఈవనానకు పశ్చిమం అయ్యవారిపల్లెకు దక్షిణం కూండా
లకిబ్బన్న గారు వేసిన నేరేడు వనం శుభకృతు సం॥రము

ఇందుకు పశ్చిమం షడ్దర్శనం రామ సోమయాజుల వారి
నేత వనం చింత చెట్లు సమేతం. శుక్లనామ సం॥రము.

అమ్మాయపల్లెకు పశ్చిమం బోడిరెడ్డిగారి ముదురు వనం నేరే
డు వనం అరువై యేండ్ల నాటిది. ఈపల్లెకు ఉత్తరం వింగారెడ్డి వ్వాగెరా
వారిది. ముదురు నేరేడు వనము డెబ్బై యేండ్ల నాటిది.

ఈపల్లెకు తూర్పు నల చెన్నయ గారి చెంచుది. నేరేడిది ము
దురు వనం డెబ్బైయేండ్ల నాటిది.

౧ రాజువారిపేటు పశ్చిమం సారసత్తుల ప్పగారి చింతవనంవో
విళంబినామ సం॥రము

౧ అనంతపురం పాలము లోను నుండి మండలు గంగలు
వేసిన నేరేడు వనం తవిపెరమళ్లకు పశ్చిమం రౌద్రి సం॥ .. తి
ప్పిరెడ్డిపల్లె దగ్గిరను

౧ యీపల్లెకు దక్షిణం బం.. దుగంగయ వేసిన నేరేడు
వనము ముదిరిది వికారిసం॥రాన

129 ౧ యీపశ్చిమం మార్గాపురంవేపరాము లువేసిన నె. త
వనము నేరేడు చెట్లు మామిడి చెట్లు సమేతము శిద్ధార్థి సం॥రాన

యర్రగుంట్లపల్లె వనాలు

౧ యర్రగుంట్లపల్లెకు పశ్చిమం అయ్యవార్లు వేసిన ముదురు
చింతవనం అరువై సం॥రాలనాటిది.

౧ యీవుత్తరం నేరేడు వనం అయ్యవార్లు వేసిన నేరేడు వనం అరు
వైయేండ్లనాటిది.

౨

౨౧

౪ చెరువులు పూర్వం రాజుల ప్రభుత్వములో వున్నవి.

౧ కల్లూరికి పశ్చిమం పెద్దయూరి మార్గాన వెంకటసాని
కుంట.

- ఎర్ర సంట్లపల్లె దక్షిణం చెరువు
- ఇందుకు తూర్పు వీళ్లు కట్టిన చెరువు
- అనంతపురానకు పశ్చిమం చెరువు

ఈ చెరువులు బహు సం॥రాల నుంచి ఖిలపడినది.

పరగణే దువ్వూరు తాలూకు

- కైఫియ్యతు మౌజే వెల్లాల
- కైఫియ్యతు మ॥ పెద్దశెట్టిపల్లెపైకి మజరా భవానీశంకరాపురం లోగడ శెలవిత్రయం

* వెల్లాల *

దువ్వూరి పరగణే తాలూకు మౌజే వెల్లాల కైఫియతు కరణాల కర్నె జీ సుబ్బరాయుడు వారు వ్రాయించినది.

శేషాచలము అనే పర్వతానకు పశ్చిమభాగమున తత్పూర్వ కృష్ణకర్ణాట స్థలమయిన దూరావాస మహాముని ఆ

శ్రమం అయిన దుర్భాద్రికి వాయువ్య భాగమందు మూండు పరుగు
ల దూరమునను పూర్వమందున యాదవరాజులు తమ యొక్క
విస్తారమయిన గోగణములు ఊరూరా దావచ్చిని విబ్బవుండియుకద్ది
స్వామి పుష్కరిణి యున్న లంకములను అప్పుడే ప్రకారం(ఆ) వేళలయందు
పరదేశ(ప్ర)దేశము విడిచి మూండు పరుగుల దూరమున పైన చెప్పినస్థ
లానకు తోలుకొ వచ్చి మందనియుప్రకొని వుండేవారు. అందులోను
ధవళ వర్ణము కలిగిన టువంటిన్ని మిక్కిలి బలమైనటువంటిన్ని గోవు
లున్న దేవర ఆవులు అని చెప్పుకునేది. కలదు. ఆలాగంటి దేవర ఆవులు
అనే గోవులను మందనుంచి పాయు తోలి వారికి వేరేదాక్షి వేసి అ
కట్టడవుండేవారు ఆ గోవుల వద్ద కాపాడగలందులు యాదవ
రాజువారి తర్లు ననుంచి వున్న జనులు తమ ఉపయోగానకు గాను
ఆదాడ్డి స్వామి పుష్కరిణి మందునను కొన్ని కుటీరములు కట్టుకొని అందుదా
132 రాత్రులు అరుదుల తోరాడుకొని నివాసము చేసుకొని వుండిరి యీ ప్ర
కారము పదియిండ్లు వాండ్లున్ను ఒక గుమ్మాయిండ్లు కట్టుకొని వున్నందు
న అది ఒక పల్లె అయి వుండడాన గుర్తు తమ పూర్వమున ఆస్తలము వె
ల్లాలస్తలము అని చెప్పుకునేవారు గనుక శ్వేతవర్ణం గల గోవులను అ
కట్టడమందని విపినందున్న ఆ స్వామి పుష్కరిణి మందు కట్టిన పల్లెలున్ను వెల్లా
ల పల్లె అని వాడుకో బడ్డది. ఆ పల్లెలో నివాసులైన వాండ్లు పల్లె వద్ద
ఒక బావి తవ్వించి ఆ స్వామి పుష్కరిణి మందు ఒక పార్శ్వమున రెండు నింబ
వృక్షములు వుండెను. ఆ వృక్షముల కింద ఒక శిలా న విపి అది అమ్మ

వారు అని దానికి పూజలు చేసేవారు నింబవృక్షములు క్రిందని విచిన
దేవతగనుక అందునుపాలకృతము చేతను వేములమ్మ అనిన్ని ఆదరి
నవున్న బావి వేములమ్మ బావి అనిన్ని ప్రజలు వాడుకొనేవారు.

అటుపిమ్మట కొన్నినాళ్లు జరిగిన తరువాతను ఆపల్లె
లోవుండే ప్రజలు పల్లె చుట్టూ సామాన్యములో కొంత భూమియందు
న చెట్లు డొంకనరికి పొలము చేసి అందుపైరులు కొంచముగా ఆకర
ము బాయుగా ఫలించిన వెంట అయిదు ఆరు సంవత్సరములు తామే
అనుభవించుకుంటూ సుఖాన వుండిరి.

తరువాతను పల్లెయూవు అయిము విరునాటిసీమ
లోను చెల్లుతూవుండేది. యీప్రకారము జరుగుతూవుండగా అవా
3 వ మల్లదేవర అనే రాజు యీసీమ యేలుచూవుండి మృగయావినో
దార్థమై అపార చతురంగ బలసమేతుడై లంకమల అనే పేరుగలిగిన
శేషాచల పర్వతము యందు అనేక వ్యాఘ్రాది క్రూరమృగములను
~~సింహా~~ సంహరించి క్షుత్పిపాసాపరవశులై యామృత్యుత్సవానకు వెంట తీ
సుకొని రాజు వచ్చి పైన చెప్పిన వెల్లాల పల్లె సామాన్యమందు దిగి
వుండగా యాదవ రాజులకు తట్టుననుంచి ఆ పల్లెలోవుండే టియాదవు
లు అం. తామేయు మహారాజదర్శన లాభమును పొంది రాజులతో
వచ్చిన యావత్సైన్యానకున్ను దధిక్షీరాజ్యముల తో కూడా భోజ
నములు చేయించి రాజునున్న విశేషించిన యోగ్య పదార్థముల
తో కూడా భోజనములు చేయించి నంతటు ఆ మహారాజు ఆయాద

వుల మొకరు అయిశ్వర్యము కున్న వాండ్లయందు వున్న భూతదయ
కున్న తమ పల్లెకవిగెన నమ్రతకును సంతసించి ఆ పల్లెలో గల
యాదవముఖ్యులను పిలిపించి యేమికావలెనని అడుగగా వాండ్లు
కోరినదియేమంటే యాదవరాజులయొకరు ఆవులమందలలో నవ్వుండే
దేవర ఆవులున్న యీస్థలము యందు మందనిలిపినందున యికరు డవా
టి పేరను పెల్లాల పల్లె అనేది. పల్లె నెగడెను. యీపేరు సాశ్వతమై
పుత్ర్రపౌత్ర్రాప్రసిద్ధిని పొందేలాగున యీ పల్లె విస్తరింప చేసి గాలి
మంరూపు చేయించి మహారాజులకున్న కీర్తిసుకృతములు అచం
134 ద్రార్కస్థాయిగాను వుండేలాగున మారివారాదులదేవాలయములు క
ట్టించి పదియిండ్ల బాలిన స్త్రీజనులకు అగ్రహారవృత్తులు దయచేసి
యీప్రతిష్టను పొందతగునని మనవిశాయగా వారి మొకరు మునివిబల్లా
నకువచ్చి ఆ మహారాజు యీస్థలమందు నిలిచి అప్పుడు యీగాలిమ
మందు ఆలయములుకట్టించి ప్రతిష్ట చేయించి నదైవములు కేశవసా
మిదేవాలయం గాలిమానకు పూర్వభాగమందు దీనికి పశ్చిమం యీశ్వ
రుణిదేవాలయం దీనికి తూర్పు నృసింహసామిదేవాలయం దీనికి తూర్పు
భీమేశ్వరసామిదేవాలయం యీసామి పేరులోను వీరభద్రసామియు
దేవాలయం దీనికి తూర్పు వృదేశ్వరసామియు దేవాలయం దీనికి తూర్పు
శ్రీఆంజనేయసామిదేవాలయం యీప్రకారములుగాను దేవస్థలాలు
ఆలయములుకట్టించి ప్రతిష్టలు చేయించి గాలిమాన్యెదక్షిణం చెరు
వుకట్టించి గాలిమంకింద విస్తరించిపాలం కిర్దాబాదు చేయించి చెరువు

కిందను వరి పయిరు పండేలాగున మాన్యంగా ఇరివేశ్వర బిగారు మంబస్తే

యిండి గారు మంకింద యేర్పాటు అయిన భూమిని బ్రాహ్మణులకున్ను

త భూమి అగ్రహారం చేసి సర్వమాన్యంగాను యిచ్చి తక్కిన భూమి దేవ

తాముహోత్సవములకు జరిగేటట్టుగాను నిష్కర్ష చేసి గారు మానకు కరి

ఇరికమిరాసికి తము ఉన్న బలగల నాంటి కెనడిలు. యెంరసయ్య కాస్సే

పసగోత్ర అశ్వలాయన సూత్ర బహుర్క్షా బ్రహ్మయులైన పదరహాయెం

రాసయ్యనిన్ను నిష్కర్ష చేసి గారుమంలు వుంచిమాన్న. యేర్పా. ర బింబి.

దేవతాముహోత్సవములు యథావిధిగాను సాగిస్తూ వుండమని ఆజ్ఞా

పించి ఆ మహారాజుది స్వి. జయి ఆలి యాత్ర సమత్సున్నులై పాలస్థేశము

135 నుగూర్చితే బిశోయిరి. తదారభ్యం యిందు ప్రకారంగా గారుమందేవబాలక్ష్మి

అగ్రహారం నడుస్తూ వుండెను. అటుపిమ్మట గజపతి దేవమ

హారాజు రాజ్యపరిపాలన చేసేటప్పుడున్ను తరువాత ప్రతాపరుద్ర దే

వమహారాజు రాజ్యపరిపాలన చేసేటప్పుడున్ను గారుమందేవబాలక్ష్మి

ఆ అగ్రహారమే నడిచినది. అటుపిమ్మట శ్రీ విద్యారణ్య శంకరభారతి

స్వాములవారు విద్యానగరాభిధాన మహారాజధాని నిర్మించి అందువీ

రశ్రీ బుక్కరాయ మహారాయలకు పట్టాభిషేకం చేసిన తరువాత

ఆ మహారాజు రాజ్యపరిపాలన చేసేటప్పుడు అగ్రహారం పూర్వం

ప్రకారం నడిచినది. యీయన కొమారుడు. హరిహరదేవ మహారాయ

లు వీరి పుత్రులయిన ప్రౌఢదేవరాయ మహారాయలుంగారు వీరి

పుత్రులయిన విజయదేవ మహారాయలుంగారు వీరి పుత్రులు ముమ్మ

ము వ్యాడి వీరభద్రదేవమహారాయలుం గారు వీరికొమాళ్లు మల్లికార్జు
నదేవమహారాయలు వీరు రాజ్యపరిపాలన చేసేటప్పుడు దేవబ్రాహ్మ
ణమాన్యములు పూర్వప్రకారముగానే నడిపించి విశేషముగా గ్రా
మం కింద ఖర్దులో వచ్చిన భూమి దివాణము సహా దిగారయితులకు
అమరిక చేసి అందులపయిడి దివాణమునకు చెల్లించుకుంటూవుం
దురు. గ్రామం హృదయగిరి చావడికి చెల్లేటి ముఠికి నాయిటి శీమలో
నికి అడకమై వుండెను. యీ గ్రామానకు వుత్తరభాగమందు పూర్వ
వాహినిగా కుముద్వతి అనే నది పూర్వము మంచు నది గర్భం కొద్దిగా ప్రవ
హిస్తూవుండేది. యీ వుత్తరువాత నది గర్భం విస్తరించి ప్రవాహం యెక్కు
టమై ప్రవహిస్తూ వచ్చినందున శ్రీ మేశ్వర స్వాములు మల్లేశ్వర స్వాములు
వీరభద్రస్వామి మిశ్రమ వేంకటేశ్వర స్వాములు యీ దైవములకు పూర్వము
నుంచి నడుస్తూవుండే క్షేత్రములు స్వాములు ప్రస్తుతైనందున కొంత భూమి
నది గర్భంలో కలిసి పోయినందున పోగా మిగిలిన క్షేత్రములు ఆదైవము
136 లకు నడుస్తూవుండెను. శాలివాహనశకం మాదేవరాయ మహారాయలవా
రు రాజ్యపరిపాలన చేసేటప్పుడు అదేప్రకారం నడుస్తూవుండెను.
తరువాత శ్రీకృష్ణదేవమహారాయలు పృథివీపరిపాలన చేస్తూ
వుండే వారి యేలుబడిలోకి అడకమయిన హృదయగిరి చావడికి చెల్లే
ముఠికి నాయిటి శీమలో సుఖుండి కోటకు తూర్పున కుందుకు దక్షిణం
అయిన వెల్లాల గ్రామం యందు రాయసంస్థానానకు చెల్లే అప్పనం
శ్రీమదప్పయ వడియలు గారి ప్రియశిష్యులయిన కృష్ణపిళ్లగారి

కి కార్యకర్తలయిన కందనూరి కబుశెట్టి గారి కొమారుడయిన వీరన్న
నాయనింగారు గ్రామం అధికారం చేసేటప్పుడు) వారికి నాయంకరాన
తు పాలించియిచ్చియుండగా వీరన్న నాయనింగారు గ్రామం అధికారం
చేసేటప్పుడు అగ్రహారస్థులు శేషవిద్యన్నవారి జనులు నాయని
వారి అనుమతి చేసినది. యీ గ్రామాన కొన్ని దైవములకు పూర్వమునుం
చి మహోత్సవాలకు నడుస్తూవుండే క్షేత్రములు కొన్ని కుందుస్వామి
ప్యము అయినందున కొంతభూమి నదీగర్భంలో కలిసినది. కాబట్టి పూ
ర్వప్రకారం క్షేత్రములు విమర్శ చేయించియిప్పిస్తేనాని వుత్సవము
లు సాగనేరవు. అని మనవి చేసినందున అప్పుడు యీ గ్రామాన భీమ
లింగానకు మల్లినాథునికిన్ని వీరభద్రస్వామికిన్ని మహేశ్వరునికిన్ని
అత్యూర్వాం నడుస్తూవుండే మాన్యాం విమర్శ చేసి యీ దైవములకు
అంతు ఖ ౯౧/౨ చేనుకేటా చేసి గ్రామంలోనుంచియిచ్చి సర్వమా
న్యముగా పూర్వప్రకారం ధారాదత్తం చేసినాడు. యిందుకు రుజు
వు మొగమజకూరులో భీమేశ్వరుని దేవాలయ రంగమంటపంలో
శిలాశాసనం వున్నది. స్వస్తిశ్రీ విజయాభ్యుదయశాలివాహనశకవ
ర్షంబులు ౧౪౪౨ అగునేటి పార్థివసంవత్సర భాద్రపద బ ౧౦ సోమ
వారం తారీఖున వ్రాసి వున్నది. కృష్ణదేవరాయలయేలుబడిలోను
అగ్రహారం పూర్వప్రకారం నడిచినది. దేవమాన్యాలు దేవతామహో
త్సవములు సాగించే ఘనోకట్ల వాండ్లకున్ను పూర్వమందునిష్కర్ష
చేసిన మాన్యములున్ను ఆదేప్రకారం నడిపిస్తూవుండిరి. గనుక వుత్స

వములు చక్కగా నడుస్తూవుండెను. కృష్ణదేవరాయులతదనంత
రం శ్రీ అచ్యుతదేవమహారాయులు విద్యానగరసింహాసనాధీశ్వరు
డై పృథివీపాలన చేస్తూవున్నప్పుడు యీవెల్లాలగ్రామమందలి
దేవబ్రాహ్మణాచ్ఛటువృత్తిమాన్యములకు శెలత్రయములు నిష
ర్షచేసి దివాణములో శిస్తులుచేసుకుంటూవుండిరి అచ్యుత
దేవమహారాయల ప్రభుత్వములో యిదే ప్రకారం దేవబ్రాహ్మణా
చ్ఛటువృత్తిమాన్యములకు శెలత్రయములు జమచేసి దివాణం తీ
సుకుంటూ వచ్చిరి. తరువాత శ్రీ వీరసదాశివదేవమహారాయులు
విజయనగరమందు వజ్రసింహాసనారూఢులై పృథివీసామ్రాజ్యం
చేయుచుండగా శ్రీమన్మహామండలేశ్వర రామరాజు చినతిమ్మరాయ
దేవమహారాజులుంగారు సూర్యవంశాధీశ్వరులయిన కాశ్యపగో
త్ర పవిత్రులయిన శ్రీమన్మహామండలేశ్వర అప్రతికమల్లమను
మల్లి భూపతిరాజులుంగారి పౌత్రులయిన శోభనరాజులుంగారి
పుత్రులయిన గంగదేవమహారాజులుంగారికి ములికినాటిసీమ
లోని వెల్లాలగ్రామము వుమ్మడికి పాలింపయిచ్చివుండగా ఆగంగయ
దేవమహారాజులుగారు వెల్లాలగ్రామం ప్రభుత్వం చేస్తూవుండగాను
అగ్రహారీకులు రాజుకు ఆశీర్వచనం చేసి గ్రామంలో దేవబ్రాహ్మ
ణాచ్ఛటువృత్తిమాన్యములు పూర్వప్రకారముగా సర్వమాన్యం దయ
చేసి నడిపిస్తేనే కాని బ్రాహ్మణులకు అన్నవస్త్రములకు లేకనున్న
దైవములకు వుత్సవములు సాగకనున్న యీప్రకారముగావున్నది

గనుక పూర్వాంప్రకారం తిరుగా పుద్ధారణచేయవలెనని అనేకవిధ
ములుగా మందలించినందున అప్పుడు విశ్వసించి గంగదేవమవారి
రాజు ఘూర్జరప్పయ్యగారిమంటూ దేవబాల వర్మణ కరణీక మాన్యములు నడు
స్తూవున్న భూమిన్ని సమీప సమస్తలాలు అయినకలగొల్లపల్లె
బాగలమర్రి లూవుండే దైవములకున్ను తంగటూరిపాలెం లూరి
మవున్నగొందుగమర్రి చన్నరాయస్వామికిన్ని గారిమంటూనుంచియు
చ్చివున్న క్షేత్రములు సర్వ ఆదివరకు నడుస్తూవున్న భూములు ఆ
కాలపరివర్తమానాన్ని చెళ్లేకాలపాటని శ ౩౬ ౧౧౧౮ ముప్పై ఆ
ఝప్పుట్లు పదవారుతూములు భూమినిన్ని సోత్రియములున
న్నించి సర్వమాన్యములుగా శలవ్యయిచ్చు త్రివాచకముగా ధా
రాపూర్వకముగాను యిచ్చినారు. యిందుకు రుజువు ఆంజనేయ
స్వామి దేవాలయ ద్వారమునకు వెలపట యెడమ పార్శ్వమందు
అడుగుమారను పగిలి నాల్గు తునకలన శాసనంవున్నది.

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహనశకవ
ర్షంబులు ౧౧౭౪ ౬౨ అగునేటి విశ్వావసునామ సంవత్సర వైశా
ఖశు ౩ లు వారికి ఖనవలసినున్నది. పరాభవ సంవత్సరం పరియం
తరము గ్రాహిమం గంగదేవరాయలకిందన డిచినది. అంతటు
పరి బాగారు తర్వైరు చేసి సదాశివమవారాయలుగారు శ్రీమన్నవారి
మండలేశ్వరులయిన ఆత్రేయగోత్ర పవిత్రులయిన సోమవంశా

139 దేశవరులయిన శ్రీకృష్ణపాదారవింద ద్వితీయసేవకులయిన నిశేమ
ఖరాదాన చక్రవర్తులయిన పరమభాగ్యవంతులయిన ఆరవేటి బుక్కరా
జుగారి ప్రపౌత్రులు రామరాజుగారి పౌత్రులు తిమ్మరాజుగారి
పుత్రులు అయిన చినతిమ్మయదేవమహారాజులుగారికి వెల్లాల
గ్రామము సాయంకరావవు పాలించియిచ్చివుండగా ఆయన గ్రామంలో
కివచ్చిప్రవేశించి శాలివాహన శకవర్షంబులు ౧౪౮౯ అగునేటి ప్ల
వంగసంవత్సరమందు కరణాలు కరిణీకమాన్యాలున్ను వృత్తిమాన్యాలను
వరిమళ్లను బెడిగెకట్టివసూలుచేసుకున్నాడు. ఆమరసటిసంవత్స
రంనుంచి బాలవ్యాల్లు మొదలయినవారు చెప్పుతున్నందున బెడిగెతీసు
కోకుండా మానివేసి ప్లవంగసంవత్సరంలో తీసుకున్నరూకలు ఆసం
వత్సరంత్రష్టిలో వున్నందున బెడిగెతీసుకున్నారు. అయినప్పటికిన్ని
ఆరూకలుముందరమాను ముజరాయిస్తున్నారున్ను. యిటుమీదకరి
ణీకదేవబాలవ్యాలు ఇంటి వృత్తిమాన్యాలను వేసంవత్సరమ్ము అయినాదే
ము తీసుకోవలసినదిలేదు. అనిమాటయిచ్చిరి. యిచ్చినదారభ్యం
తిరుగా బెడిగెతీసుకోవడం మానిసర్వమాన్యముగాను నడిపిస్తూ
వచ్చిరి. గాని పాలెను ప్లవంగసంవత్సరంలో తీసుకున్నరూకలు తిరుగా
140 ముజరాయివ్వడంలేక యీప్రకారం గాన్నే శాలివాహన శకవరుషంబు
లు ౧౪౨౯ అగునేటి పింగళసంవత్సరం పరియంతరం కాలహరణం అ
యినది. అప్పుడు కరణాలు ఆరాజకొమారునిదగ్గరికి బితపద్యాము
చెప్పితీసుకవచ్చినారు.

సీ॥ బ్రహ్మ వక్త్రమున నుద్భవమైన బ్రాహ్మణుల్
కొందరాచార్యులై యుందురెపుడు
వరసలో కొందరు వైదికమార్గంబు
చెన్నొందుచుందురు సిద్ధముగాను
నియోగ్యులై కొందరెయ్యెడ నుందురు
నీతి కార్యములెల్ల నెగడు కొరకు
వాసిగా తెలగలు వెలసిన వారలన
శూద్రులుగారు భూసురులుగాని

గీ॥ విప్రసంహతి చెలగు విసమైన
పట్టునను మున్ను సర్వంబు బతికినావు ?
సకల భూసుర నివహంబు కరుణ బ్రోవ
రామభూపాల చిన తిమ్మరాజచంద్ర!

ఈ ప్రకారం పద్యం చెప్పుతవచ్చి అగుపరచుకున్నంతటు ఈ సంవత్సర మాఘ శు ౭లు ఇదే రథసప్తమీ పుణ్యకాలమందు కరిణీకవృత్తిమాన్యాలును మన్ని వరిమళ్ళను మన్ని ప్లవంగ సంవత్సరమందు తీసుకున్న రూకలు తిరుగా ముజరాయిచ్చి ఈ రథసప్తమీ పుణ్యకాలమందు సర్వమాన్యంగా ధారవోసియిస్తిమి. అని యిదే తారీఖున శిలాశాసనం వ్రాయించి వేసినాడు. మోజే ముజమూరు

లో శ్రీ ఆంజనేయదేవాలయ ప్రాకార ద్వారం వెలపట యెడమ పా
ర్శ్వమందు అరుసన శిలాశాసనం వున్నది. యీ ప్రకారముగా ఖడేరామ
రాజుగారు తురుష్కుల చేత గర్దీ అయ్యేన్ని పర్యంతరము న్ను గ్రా
141 మం బసలి మల్లరాజయ్యగారికి నాయంకరానకు నడుస్తూ వుండెను.
తరువాత సదాశివదేవ మహారాయలు రాజ్యా
మేలేటప్పుడు. వెల్లాల గ్రామం యుండి కోటకు వరగ్రామం అయి నడు
స్తూ వుండెను. దేవబ్రాహ్మణ మాన్యాలు భట్టవృత్తిమాన్యాలు పూర్వ
పధ్ధతి ప్రకారం నడుస్తూ వుండెను. తక్కిన భూమి దివాణానకు చెల్లు
తూ వుండెను. యీ ప్రకారముగా సదాశివరాయలు వారి యేలుబడిలో
నున్ను తరువాత శ్రీరంగరాయలవారి ప్రభుత్వంలో శాలివాహనశక వరు
షంబులు ౧౪౯౨ తారణ సంవత్సరం వరకు జరిగినది. అటుపిమ్మట
వీరవెంకటపతి దేవమహారాయలు గారు పృథివీ సామ్రాజ్యం యేలు
చూ వుండగా పూర్వప్రకారమే జరిగెను. తరువాత దేశంలో రాజ్య
పాలన తక్కువ అయినందున యీ గ్రామానకు సమీప సమస్థానాల
లో వుండే పాళెగాండ్లు ప్రబలించి తమకు పయికం యివ్వాలని గ్రామా
నికి వుపద్రవం చేస్తూ వచ్చిన దినములలో గ్రామంలో కరణములు
గ్రామానికి మొటాటి కాపులను. రెడ్లను గాని చేసి వుభయతృలు
యేకమై దైవబ్రాహ్మణమాన్యాలు కరకింక భట్టు వృత్తిమాన్యాలు మా
దసర్దుకొని పయికం యిస్తూ వచ్చిరి. యీ ప్రకారం జరుగుతూ వుండగాను
పాదిశాహి హంగపూగారి వ్యవహారంలోను ఆ గ్రామంలోను దేవబ్రాహ్మణ

భటువృత్తి కరణీకమాన్యాలు పూర్వంనడచిన పద్ధతి విచారణ
చేసి తూముకు ధరణం(ప్ర)కారం నడిచే నిర్ణయం చేసి ఆప్రకారంన
డిపిస్తూ వచ్చెను. మిగిలిన భూమి గ్రామంలోకి దివాణంకింద బందో
బస్తు చేసుకున్నారు. ఆతింగపు గారి ప్రభుత్వంలో ఇదే ప్రకారం నడిచి
142 నది. శేమ ష్మీచ్బి కాలంతం అయిన పిమ్మట కొన్ని దినములు నబాబు
దొలతుఖానుయే లుబడి పరియంతరం అదేప్రకారం జరిగినది. యీవ
లమయాణాన వాబు అబ్దులనబీఖాన్ సాహెబుకు కడప సుబాగిరీవు
కరరు అయిన తరువాత దేవ బ్రాహ్మణ భటువృత్తి మాన్యాలకు కరణీ
కమాన్యాలకు తూముకు మాడవంతున చెడిగె తీసుకుంటూ వచ్చిరి.
తత్ప్రభుత్వం మయాణా బహదూరు టిప్పు సుల్తాను దరలమలు
మొగలాయివారి యేలుబడి ఆఖరు శాలివాహనశకవర్షంబులు 1221
శిద్ధార్థి సంవత్సరం వరకు అదేప్రకారం జరిగినది. దరఅమలు కు…ది
కి. అమలు యింగిలీషు బాహదురు వారి యేలుబడిలో శ్రా(ది)సం
వత్సరం తాగాయుత శాలివాహనశకవర్షంబులు 1233 ప్రజో
త్పత్తి సంవత్సరం వరకు అదేప్రకారం నడుస్తూవున్నది. ఆ దేవ
బ్రాహ్మణ భటువృత్తి మాన్యములు పయినరు జువ్వ పాటిసిన గంగ
యదేవమహారాజులవారు వ్రాయించిన శాసనప్రశిలపయిన నిషర
క్షచేసి ఉన్న క్షేత్రములప్రకారం యిప్పుడు నడవడంలేదు. తురకాణ్యా
ప్రభుత్వంలో క్షేత్రభూములు పాడై వితన్యములు అయిపోయినది.
నమర హాలే భటువృత్తులుగా అనుభవిస్తూవున్న మాన్యములు

తూముకు మాదవంతు పెడిగె ప్రకారం నడుస్తూ వున్నది.

యీగ్రామమంద్ది దైవములకు రాజుల ప్రభుత్వం ఆఖరు అయ్యేమట్టుకున్నూ యధావిధిగా మహోత్సవములు జరుగుతూవుండెను. శ్రీమన్మహాబ్బాత్రాంతం అయిన పిమ్మట నుంచి దినేదినే తక్కువ అవుతూవచ్చెను. యిప్పుడు శ్రీ కేశవస్వామికిన్ని యీ
143 శ్వరుడికిన్ని ఆంజనేయులుకున్ను పూర్వం నడిచే మాన్యాలకు పెడిగెలు నిష్కర్ష చేసి సరకారు నుంచి తసదీకు యిస్తూ వున్నారు. గనుక పూజ పునస్కారములు మళ్లి జరుగుతూవున్నవి. ప్రతిసంవత్సరం వైశాఖశు ౧౫ లు కిరథోత్సవానికి హోజరు ఐజానము నుంచి వ... గగ౫౩ మైలీయాంకలు ౧౫ న్ని యిది గాక పడితరానకు సాం ... ముప్పైరవాలలు యిస్తున్నారు. గనుక వుత్సవం పడితరం సాగుతూవున్నది. మయూంజాన నవాబు వజీదుభాను కడపలో దొలతు చేసేటప్పుడు శ్రీముఖ భావసంవత్సరములలో దువ్వూరి ఆయ్యా అమీలు వాండే బాగు అప్పాజీపంతులు పాలెగాండ్ల వుపద్రవం చాలా గ్రామంలో ప్రజలు భయపడినందున గ్రామానికి బురుజు కట్టించినారు. వాకిదురస్తు ఉన్నది.

శ్రీమన్మహాబ్బాత్రాంతం అయిన తరువాత యీగ్రామానకు దక్షిణ భాగమందు కాలు పరుగు దూరమున నాల్గు యిండ్లు కమ్మరవాండ్లు చేరికా పురంవుండగా అకరడ నాల్గుయిండ్లు కాపులు చేరికా పురంవుండిరి. గనుక అదికమ్మర పల్లె అనిపించుకొని వెల్లాలగ్రామం

లోకి మజరాగా నడుస్తూ వున్నది.

యీ పల్లెలో కాపులు భావితవ్వకపోతె గాండ్లవుపద్రవానికి ఖురుజుకట్టుకున్నారు. హాతిదురస్తుకి దుశికస్తు అయినది.

గలమానికి వుత్తరభాగమందు కుముద్వతీతీరమందు విశాలమయిన స్థలం ఉండగా నబాబు హాశింఖాం కడపలో హోలతు చేస్తూ వుండగా విరోధికృతు సంవత్సరమందు కందునూలి బాయ్యు యమ్ర సంట్లనుంచి గద్వాల పెదరామరాయని వారితట్టునుంచిరా... వున్న బడుగలనాటికనడి వెంకన్న పంతులు అనే ఆయన వబ్బుపయిన వాలసినను ముద్వతీనదీతీరమందలి విమల స్థలమందు శివాలయం కట్టించి చింతవనం వేయించినాడు. హాలీదురస్తులో వున్నది. ఆ. వెంకన్న పం॥ లుగా వెల్లాల గాలుమములో మాన్యములు వున్నవి గనుక ఆయన వంశజులు కాందరు గాలుమంలో కాపురం వున్నారు. గనుక వారే ఆయీశ్వరునికి పూజనడిపిస్తూ వున్నారు.

* భవానీ శంకరాపురం *

5

కైఫియ్యతు మయి పెదశెట్టిపల్లె పైకీ మజరా లోగడ శోత్రియం భవానీశంకరాపురం దుర్భాక వెంకటుభట్లువారి యించినది.

మయాజానవాబు అబ్బులు మొసంబానుకదపసుబా
దాలతుచేస్తూవుండగాను పరగణేదు వ్రాసియుపైకిమోజరా జే
పెదశెట్టిపల్లె రెడ్లుకరణాలు మన్నెయుర చన్నారెడ్డి బయ్యపరె
డ్డి వెంగళరెడ్డి తల్లపరెడ్డి నాగిరెడ్డి బండి ఆత్మకూరు బుడ్డారెడ్డి కర
ణాలు నల్లగురు మూర్తి కొమరుడు శివరాయడు మద్దూరి వెంగ
రాజు జంబుల చిన్న వెంకటు చన్నయగారి నిదుర్ష్టిక వెంకటు జూరి
గిజామయాం జులవారు యీ గ్రామానను సొంత్రియం కావలెనని అ
డిగినందున వారు సమ్మతించి పెదశెట్టిపల్లె గ్రామానకు నైరుతి భా
గమునందున మడి ఖ1న్ను చేను ఖ3 వుభయనాల్గు పుట్లు భూమికి
హద్దులు తూర్పు చన్నరాయని మాన్యం చాందూరు దోవ ఆదిగాను.
నైరుతి వరుణ దిక్కులు దక్షిణానకు పినాకిని నది ఆదిగాను నైరుతి
వరుణ దిక్కులు చాందూరు పోవ పొలిమేర ఆదిగాను వాయువ్యానకు చేర
యీశాన్యములకు కరణాల మాన్యం ఆదిగాను యీ అష్టదిక్కుల
లోనయిన పొలం నిర్ణయం చేసి పూర్వదత్తమయిన మాన్యాలు చే
146 రిజుగాను ప్రతిసంవత్సరం 1కి రుసుం బాజేఖర్చులు సహాగాను
పందాలు మోడీ నిగ రం వరహాలు సోత్రియము నిషర్ష్ చేసి యీపై
కం కార్తీకానకు 1 ఖం న్ని పైశాఖానకు 1 ఖం న్ని యీ ప్రకారం గ్రామం
లోకి చెల్లించుచుంటూ ఆభూమిలోను పల్లెకట్టుకొని వీరివిగాం పు
లపరుచుకె సుఖాన అనుభవించుకొమ్మని సదరు రెడ్లుకరణాలు
వొకసు లెకాలి వాహాన్ని శకవరుషంబులు 1621 అసనేటిశు

క్షనామ సంవత్సర ఆశ్వీయుజ శు ౧౦లు తారీఖున కాగితము మీదను దానపత్రము వ్రాయించి యిచ్చినారు. షోత్రియదారుని కొమారుడైన వెంకటభట్టువద్ద వారి జీవాజరు వున్నది. అందులనకలు సన్నదులవద్దా పైన వ్రాసినాను

తమ సదరు మాందుర్తి వెంకట జోగి సోమయాజులు రెడ్లు కరణాలవద్ద దానపత్రం తీసుకొని అప్పుడు పరగణా దుప్పూరు. తుశే ఖుదారుడైన శంకరాజీ సరసన్నపంతులుగారికి యీ దానపత్రం అగపరచి రెడ్లు కరణాలు యీప్రకారం షోత్రియం నిష్కర్షచేసి దానపత్రం వ్రాయించి యిచ్చినారు. మీరు ప్రభువులుగనుక మీరున్ను దయచేసి యీప్రకారం ఒకదానపత్రం వ్రాయించి దయచేయవలెనని అడుగగా అదేప్రకారం రెడ్లు కరణములు వ్రాసియిచ్చిన ప్రకారముగానే శకం ౧౬౭౧ శుక్లసం॥ ఆశ్వీయుజ శు ౧౦లు
147 తారీఖున నే శంకరాజీ సరసా షె ఖుదారు పరగణే దుప్పూరు గారున్ను ఒకదానపత్రం వ్రాయించి మొహారు వేసి చేసియిచ్చి తాము వ్రాసిన దానపత్రముప్రకారం వెల్లాల జోగిసోమయాజులవారికి శాశ్వతముగా షోత్రియం నడిపించవలెనని గుమస్తాలు పేర తాఖీదు వ్రాయించి యిచ్చినారు. తాఖీదు సదరు... వెంకటభట్టు దగ్గిర హాజరు వున్నది.

ఫసలీ ౧౧౫౮ అని వ్రాసి వున్నది.

యీప్రకారము గ్రామరెడ్లు కరణాలు భూమి హద్దు
లు యేర్పాటు చేసి అగపరచిన తరువాతను సదరహూ వెంకట
జోగి సోమయాజులు వారు ఆ భూమి లోను భవానీశంకరాపురం
అని పేరు నిర్ణయం చేసి పల్లె కట్టించి రయితులను కుదిరించి భూమి
ఫలపరచుకొని నిర్ణయం ప్రకారము శోత్రియము పైకం వుంచే
శెట్టిపల్లె గ్రామం లోకి చెల్లిస్తూ వుండిరి. యీప్రకారం యిస్తకబి
లుగా యీమూలాన వాబు అబ్దులు హాకీం ఖాను దొరతనములోను ఖర
నందన సంవత్సరముల పర్యంతమున్ను యేకప్రకారముగా నడచినది.
అంతట యీ భవానీశంకరాపురం అనే పల్లెకు సామీప్యములోను
దక్షిణభాగమందు పినాకిని నది దక్షిణాన వక కొండ బతటి వున్న
ది. గనుక ఆ కొండ ఆసరా చేసుకొని వుప్పుదొంగలు వచ్చి పల్లెలో
వుండే సంసార్ల యిండ్లకు కన్నములు వేసి సొమ్ములు అపహరించుక పో
తూవచ్చినందున. . . . సంసార్లు భయపడి యితరస్తలాలకు లేచిపో
తూవున్నందున పల్లె పాడు అయిపోతూవున్నది. అని సదరహూ శో
త్రియదారుడు అయిన వెంకటజోగి సోమయాజులవారు దొందాఖు
148 ఖాను దనే తరుఫునకు యిజారా నిర్ణయం చేసి శోత్రియం పైక
ముగాదివాణమునకు యిచ్చేది కాకుండా తనకు విశేషించి ర్సూము వుంచు
కొని అతని జిమ్మా చేసినందున అతను ఖర సంవత్సరం తాగాయితే
దుర్ముఖి సంవత్సరం వరకు యిజారా రూకలు శోత్రియదారు
లకు చెల్లిస్తూ వచ్చి పల్లె బస్తీ చేస్తూ వచ్చెను. శోత్రియదారు

డు సాలాబాదు శ్రోత్రియం పైకం మళ్ళీ జమా రీలోకి చెల్లిస్తూ
వచ్చినారు. తరువాత నుపల్లె శ్రోత్రియదారుడే తన జమా చేసు
కునే ఖర్చు పుచ్చుకొని గ్రామములోకి చెల్లిస్తూ వచ్చినాడు. యీ ప్రకారంగా
వికారి సంవత్సరం వరకు మయాజాదాలకు ఆ ఖరు పరియంతము
నడిచినది. అంతట శ్రోత్రియదారు మజుమూరు కాలము అయినా
డు. గనుక ఆయన కొమాళ్ళు పట్టాభిరామ దీక్షితులు వెంకట భట్లు
యిద్దరూ వికారి సంవత్సరం యందు బహాదురు వచ్చి శీమసావధీనము
చేసుకున్నతరువాత నూంభవాలీ శంకరాపురం సదరవూరు శ్రోత్రియం
ప్రకారం ప్లవసంవత్సరము వరకు పట్టాభిరామ దీక్షితుల వారికి న
డిచినది. అంతట పట్టాభిరామ దీక్షితులవారు మృ కాలం చేసిరిగ
నుక ఆయన తమ్ముళ్ళు వెంకట భట్లువారు కేవలబాలు లయినందు
నను ఆయనకు పెద శెట్టిపల్లె గాల మస్తులయిన రెడ్డి కరణములు
49 నరెడ్డి కరణములు శంకరాపురము పల్లె శ్రోత్రియము గానడిపిం
చుక తమరే సాంసుబడి సంతన బందోబస్తు చేసుకొని పైకం వసూలు చే
సుకుంటూ శ్రోత్రియదారులు అయిన వెంకట భట్లు వారికి బహా
శంకరాపురం అనే పల్లెలోను ఖ. ౧ మడి ఖ౦౧ చేను నడిపించుతూ యిడ
గాత సంవత్సరం ౧కి ౧౦ వరహాలు నడిపిస్తూ వచ్చిరి. యీ ప్రకారం పి
ళ సంవత్సరము పర్యంతరము నడిచినది. అంతట నవాబు మాసదల్లి
ఖాన్ వారు కడపవస్తెరా సుబాచేసేటప్పుడు మహమ్మదువాసే
ను ఖానుడు అనే తురక దుఫార్ రీపరగణా అమలు బహాల్ చేసుకొ

కాని వచ్చి అప్పుడు భవానీశంకరాపురం అనే పల్లె సరహా కొంచు దాఖ
లు చేసి పెదశెట్టిపల్లె గ్రామంలో అకారువ చేసి బందోబస్తు చేసెను
గనుక తదారభ్యం రెడ్లు కరణాలజు మళ్ళను సర్కారులో మొగలా
యింవేలుబడిన చెల్లుతూవుండెను.

మునుపు నడిపించే చేను మడి ఖం ౧౮ భూమి మాత్రం
జారీ చేసి యీటా యిచ్చే పదివరహాలు నిప్పు * వేసిరి.

యీప్రకారం రౌద్రి సంవత్సరం పర్యంతరము నడిచిన
తరువాతను అంతట దేశం కుంఫిణీ వారి స్వాధీనము అయి కర్నలు
మన్రో దొరగారు దేశం బందోబస్తు శాయ గలందులకు వచ్చివుండ
గా చదరవాం దుర్గాని వెంకటభట్టు గారు కలకడ వద్దికి పోయి క
ర్నలు మజకూరు వారికి తన పల్లె శ్రోత్రియం భోగట్టా అర్జీ చేసుకు
న్నంతట అందులకై ఫయిసల గ్రామస్తులరుజువు నవలయించి అంపిం
చమని ఆమీను వెంకటాద్రి పంతులు సం౧౮ దుఫ్తారు గారికి హు
కుం వ్రాయించిరి. ఆప్రకారం గ్రామస్తులు పిలిపించి వెంకటాద్రిపం
తులు శ్రోత్రియంకై ఫైసలాతు హుజూరు నుంచి హుకుంసాద
రు అయి వ్రాసి యివ్వమని అడుగగా అప్పుడు గ్రామ రెడ్లు కరణాలు
కృతఘ్నత విచారించి శ్రోత్రియంకై ఫైసలాతు వ్రాసి యివ్వక వారి
కి ఆపల్లెలో తాము నడిపిన మడి ఖం౮. చేను ఖ.. అంతు ఖం౧౮
పందుము భూమికి మాత్రముకై ఫైసలాతు వ్రాసి దాఖలు చేసినారు
ఆకైఫియ్యతు ఆమీను మజకూరు వారు కర్నలు మజ్కూరు

వారికి అంపించగా అందుమీద అదేప్రకారం మదిఖుంగ చేసు ఖంఖ్య
జారీ చేయించమని శలవిచ్చినారు. గ్రామస్తులు అయిన రెడ్డు
కరణాలు సోత్రియము పల్లెకై ఫయిసలు రుజువు చేయకపోగొ
యినందున పల్లె సర్కారు జప్తీలో వచ్చి ముఖపెదశెట్టి పల్లె గ్రామ
ములలోకి మజరా గా దాఖలు అయినది తదారభ్యం శాలివాహన
శకం 1233 ప్రజోత్పత్తి సంవత్సర వైశాఖ బ౧౦ లు వరకు అదేప్ర
కారం నడుస్తూవున్నది.

Restored by U. Venkataramayya
25.3.45